# మనం భయపడ్డప్పుడు మరియు సిగ్గునొందినప్పుడు దేవుడు మనకు సహాయపడతాడు

పిల్లలకు బోధించేవారు G3b పాఠం చదవాలి.

ప్రతి బిడ్డ ఈ అధ్యయనం ద్వారా శాంతిని భద్రతను పొందడానికి సహాయం చేయమని దేవున్ని ప్రార్థించండి.

**సిద్ధపాట్లు:** పిల్లలు వ్రాయుటకు వీలుగా కొన్ని నున్నటి రాళ్లను పోగుచేయుము.



**పిల్లలు ఈ పటానికి రంగులు వేయవచ్చు**

**1 సమూయేలు 17:20–51**లోని దావీదు – గొల్యాతుల కథను చదవండి లేదా కంఠతా చెప్పండి. ఒకవేళ వీలైతే ఒక పెద్ద అబ్బాయి లేదా అమ్మాయి ఈ కథను ఇతరులకు చదివి వినిపించాలి. దేవుని శక్తి భయాన్ని సిగ్గును ఏ విధంగా అధిగమిస్తుందో పిల్లలను ప్రశ్నలడగండి.

- తన అన్నలు యుద్ధం చేస్తున్నప్పుడు దావీదు ఏం చేస్తున్నాడు?
- దావీదు తన తండ్రి గొఱ్ఱెలనుకాచే సమయంలో ఏం చేయడం నేర్చుకొన్నాడు?
- దావీదు యుద్ధ భూమికి వచ్చినప్పుడు అతని పెద్దన్న ఏమని కోపగించాడు?
- దావీదు యుద్ధభూమికి వెళ్ళేటప్పుడు సౌలు యొక్క యుద్ధ కవచం మరియు ఆయుధాలు ధరించడానికి ఎందుకు నిరాకరించాడు?
- శూరుడైన గొల్యాతుతో దావీదు పోరాటానికి దిగినప్పుడు అతన్ని ఎవరు బలపర్చారు?
- ప్రజలందరిని భయభ్రాంతుల్ని చేసిన రాక్షసాకారుడైన గొల్యాతును చంపడానికి ఒక చిన్న బాలునికి దేవుడెలా సహాయ పడ్డాడు?



**అభ్యాసం :** మన భయాలను ఓడించుట.

- సాధారణంగా ప్రజలకుండే భయాలను ఒక పెద్ద కాగితంపై వ్రాయండి పిల్లలు తమకుండే భయాలను కూడ పేర్కొనవచ్చు.
- పెద్ద పిల్లలు తమ వద్ద ఉన్న రాళ్ళపై దేవున్ని వివరించే పదాలను వ్రాయాలి. పిల్లలందరు దేవుని స్వభావాన్ని వివరించే పదాలను గట్టిగా పలకాలి. ఉదా : "సర్వశక్తిమంతుడు" "సర్వజ్ఞాని" "నన్ను ప్రేమించేవాడు" "సర్వాంతర్యామి" "నన్ను రక్షిస్తాడు" మొదలైనవి పిల్లలు ఆ రాళ్ళను తమ భయాలు వ్రాసిన కాగితంపైకి విసరాలి ఈ కార్యక్రమం కొరకు పిల్లలను బయటకు తీసుకొని వెళ్ళవచ్చు.

ఆలోచించవల్సిన విషయాలు : బలహీనులను కాపాడే దేవునిశక్తిని ఆ రాళ్ళు మనకు గుర్తు చేస్తాయి. దావీదు గొల్యాతును గురిచూసి కొట్టిన రాయి చిన్నదే కాని దేవుడు దానిని శక్తిగల దానిగా చేశాడు.



**సర్వోన్నతుని ఆశ్రయం :** 91వ కీర్తనలోని నాలుగు భాగాలను నలుగురు పిల్లలు చదవాలి లేదా కంఠతా చెప్పాలి లేదా పాటలా పాడాలి. (1, 2, 4, 5, 6, 7, 11, 12 వచనాలు)

మహోన్నతుని చాటున నివసించువాడే సర్వశక్తుని నీడను విశ్రమించువాడు.
 ఆయనే నాకు ఆశ్రయము నా కోట నేను నమ్ముకొను నా దేవుడని నేను యెహోవాను గూర్చి చెప్పుచున్నాను.

ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును
 ఆయన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును

ఆయన సత్యము కేడెమును డాలునై యున్నది
 రాత్రివేళ కలుగు భయమునకైనను

పగటివేళ ఎగురు బాణమునకైనను
 చీకటిలో సంచరించు తెగులునకైనను

మధ్యాహ్నమందు పాడుచేయు రోగమునకైనను
 నీవు భయపడకుందువు

నీ ప్రక్కను వేయి మంది పడినను
 నీ కుడిప్రక్కను పదివేల మంది కూలినను
 అపాయము నీ యొద్దకురాదు

నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు
 ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును

నీ పాదములకు రాయి తగులకుండ
 వారు నిన్ను తమ చేతులమీద ఎత్తిపట్టుకొందురు

**1 సమూయేలు 17:1–51 నుండి దావీదు, గొల్యాతుల కథను నాటికగా ప్రదర్శించండి.**

- ఈ నాటికను పెద్దల ముందు ప్రదర్శించడానికి ఆరాధన యొక్క ముఖ్యనాయకున్ని సంప్రదించి ఏర్పాట్లు చేయండి.
- సమయం తక్కువగా ఉంటే కథలోని ముఖ్యమైన భాగాలు మాత్రమే ప్రదర్శించండి.
- కొంతమంది పిల్లలు ఫిలిష్తీయులుగానూ మరికొందరు ఇశ్రాయేలు సైనికులుగానూ నటించాలి. సరిపోయినంత మంది పిల్లలు లేనట్టయితే పెద్దల సహాయం తీసుకోవాలి.
- ప్రతి ఒక్కరూ ఏమి చేయాలో మరియు ఏమి చెప్పవలెనో వారు తెలుసుకొనేవరకు అభ్యాసము ఛేయాలి.

**కథకుడు :** కథలో నటించని భాగాలను చదవాలి వివిధ పాత్రలు ధరించేవారు తమ సంభాషణలు చెప్పడానికి అవసరమైన చోట ఆగాలి. ఇద్దరు పిల్లలు యెష్షయి మరియు రాజు పాత్రలు ధరించాలి.

**గొల్యాతు :** చేతిలో ఒక కర్రను ఈటెలా పట్టుకోవాలి. గట్టిగా కోపంగా అరవాలి.

**దావీదు :** చేతిలో వడిసెల పట్టుకోవాలి దానిని గిరగిరా తిప్పి గురిచూసి గొల్యాతును కొట్టినట్టుగా నటించాలి.

**ప్రార్థన :** పరలోకంలో ఉన్న సర్వశక్తిగల దేవా, మేమందరం మా భయాలను అధిగమించడానికి సహాయం చేయి. నీవు దావీదుకు అనుగ్రహించిన విశ్వాసాన్ని మరియు నమ్మకాన్ని మాకు కూడ దయచేయి. యేసు నామంలో వేడుకొంటున్నాం! ఆమెన్.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net